

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
బుధవారం 5-8-2026 www.prajajyothinews.com పేజీలు : 8

# రౌడీ షీట్ శిక్ష కాదు.. నేరాల నియంత్రించే ముందస్తు చర్య

-నేరాలకు దూరంగా ఉండాలి
- చట్టాన్ని గౌరవించి ప్రశాంత జీవనం సాగించాలి
-ప్రజల ప్రశాంతతకు భంగం కలిగించే వారిపై ఉక్కుపాదం మోపుతాం
- అవగాహన కార్యక్రమంలో ఇంచార్జ్ డీఎస్పీ జి.రవి

2



7

## 6 కిలోల గంజాయి 38 కోడైన్ టోసెక్స్ సిరప్ బాటిళ్లు స్వాధీనం

-మాదకద్రవ్యాల అక్రమ రవాణా
- ఏడుగురు నిందితులు, ముగ్గురు బాల నేరస్తులు అదుపులో
- ఒడిశా నుంచి గంజాయి సరఫరా, ప్రిస్క్రిప్షన్ లేకుండా మత్తు సిరప్ విక్రయం బట్టబయలు



# పక్కాగా సన్నాల లెక్క...

నల్గొండ, ఆగస్టు 4 :
సన్నరకం వరి సాగు చేసే రైతులకు ప్రభుత్వం ఇచ్చే బోనస్ దుర్వినియోగం కాకుండా, దళారుల చేతుల్లోకి వెళ్లకుండా అడ్డుకట్ట వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కొత్త విధానాన్ని అమలులోకి తీసుకొచ్చింది. ఈ వానాకాలం సీజన్ నుంచి సన్నరకం వరి విత్తనాల కొనుగోలు దశ నుంచే రైతుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయడం తప్పనిసరి చేసింది. ఈ మేరకు వ్యవసాయ శాఖ అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసింది. జిల్లాలో ఎంత విస్తీర్ణంలో సన్నరకం వరి సాగు జరుగుతుందో కచ్చితంగా గుర్తించేందుకు విత్తనాల విక్రయ సమయంలోనే డీలర్లు రైతుల వివరాలను ప్రత్యేక పోర్టల్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది. ఈ వివరాలు వ్యవసాయ విస్తరణాధికారుల (ఏఈవోలు) వద్ద ఉన్న పంటల నమోదుతో పూర్తిగా సరిపోవాలని ప్రభుత్వం ఆదేశించింది. ఏ మాత్రం వ్యత్యాసం ఉన్నా బోనస్ మంజూరులో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. డీలర్ల వద్ద కాకుండా గతంలో నిల్వ ఉంచుకున్న విత్తనాలతో సాగు చేసే రైతులకు కూడా అవకాశం కల్పించారు. అలాంటి రైతులు తమ పరిధిలోని ఏఈవో ద్వారా ప్రత్యేక యాప్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు. ఈ వానా కాలం సీజన్‌లో ప్రభుత్వం నిర్దేశించిన ఏడు సన్నరకం వరి రకాలకే బోనస్ వర్తించనుంది. వాటిలో తెలంగాణ (15048), సాంబమసూరి (బీపీటీ-5204), కేఎన్ఎం-1638, హెచ్ఎంటీ సోనా, జై శ్రీరాం, ఎల్-44, టీజీ-7715 రకాలు ఉన్నాయి. ఆయా రకాల పంట కాలాన్ని కూడా వ్యవసాయ శాఖ నిర్ధారించింది.

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 04(ప్రజాజ్యోతి):** సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండలంలోని శ్రీ శ్రీనివాస సాయి శివాయ రైస్ ఇండస్ట్రీస్‌లో నిర్వహించిన ఆకస్మిక తనిఖీల్లో ప్రభుత్వ ధాన్యానికి సంబంధించిన భారీ అవకతవకలు వెలుగుచూశాయి. రీజినల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందం,నల్గొండ అధికారులు,జిల్లా పౌర సరఫరాల శాఖ సంయుక్తంగా నిర్వహించిన తనిఖీల్లో సుమారు రూ.53.66 కోట్ల మేర పభుత్వానికి నష్టం వాటిల్లినట్లు ప్రాథమికంగా గుర్తించారు.

రీజినల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆకస్మిక

## తనిఖీల్లో సంచలన అంశాలు

-రూ.53.66 కోట్ల ప్రభుత్వ ధాన్యం గల్లంతు
- మేళ్లచెరువు రైస్ మిల్లులో భారీ అవకతవకలు
- 19,843 మెట్రిక్ టన్నుల ధాన్యం మాయం

మిగతా 3లో...



# రౌడీ షీట్ శిక్ష కాదు నేరాల నియంత్రించే ముందస్తు చర్య

**-నేరాలకు దూరంగా ఉండాలి- చట్టాన్ని గౌరవించి ప్రశాంత జీవనం సాగించాలి**

**-ప్రజల ప్రశాంతతకు భంగం కలిగించే వారిపై ఉక్కుపాదం మోపుతాం**

**-అవగాహన కార్యక్రమంలో ఇంచార్జ్ డీఎస్పీ జి.రవి**



**మిర్యాలగూడ, ఆగస్టు 04,( ప్రజాజ్యోతి ):** నేరాలను అదుపులో ఉంచేందుకు ముందస్తు చర్యల్లో భాగమే రౌడీ షీట్ అని, అది శిక్ష కాదని అన్నారు. మిర్యాలగూడ ఇంచార్జ్ డిఎస్పీ జి. రవి.నల్గొండ జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ లో భాగంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపిఎస్ ఆదేశాల మేరకు మిర్యాలగూడ సబ్‌డివిజన్ పరిధిలోని రౌడీ షీటర్ గా నమోదైన వారికి మంగళవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రౌడీయిజం,బెదిరింపులు, దౌర్జన్యాలు, అక్రమ వసూళ్లు, ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదన్నారు. ఇకపై నేరాలకు పాల్పడే ప్రతి ఒక్కరిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే నిర్బంధ చర్యలు కూడా చేపడతాం అని స్పష్టం చేశారు.రౌడీ షీటర్లు తమ నివాసంమార్చినా, పోలీస్ స్టేషన్ పరిధి దాటి ఇతర ప్రాంతాల్లో నివసించాలన్నా ముందస్తుగా సంబంధిత పోలీసులకుసమాచారం ఇవ్వాలనిసూచించారు. పోలీసుల పిలుపు మేరకు విచారణకు తప్పనిసరిగా హాజరు కావాలని,కోర్టువిధించిన బెయిల్ షరతులను ఖచ్చితంగా పాటించా లని ఆదేశించారు.అక్రమ ఆయుధాలు కలిగి ఉండడం, బాధితులు లేదా సాక్షులను బెదిరించడం, గొడవలు సృష్టించడం, శాంతిభద్రతలకు విఘాతం కలిగించడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొత్త నేరాల్లో ప్రమేయం ఉన్నట్లు తేలితే రౌడీ షీట్ కొనసాగించడంతో పాటు ఇతర నివారణ చర్యలు కూడా అమలు చేస్తామన్నారు.అలాగే రౌడీ షీట్ శిక్ష కాదని, నేరాలనునిరోధించేందుకు,ప్రజల్లోభద్రతాభావాన్నిపెంపొందించేందుకు తీసుకునే ముందస్తు చర్య అని అన్నారు. పర్యవేక్షణలో ఉన్న వ్యక్తులు మళ్లీ నేరాలకు పాల్పడితే చట్టం తన పని తాను చేస్తుందని, ఎవరినీ విడిచిపెట్టేది లేదు అని హెచ్చరించారు.ఎవరైనా తమ ప్రవర్తనలో నిజమైన మార్పు తీసుకువచ్చి, నిర్దేశిత కాలం పాటు ఎలాంటి నేర కార్య కలాపాలకు పాల్పడకుండా ఉంటే, సంబం ధిత నిబంధనల ప్రకారం వారి రౌడీ షీట్ మూసి వేతను సమర్థ అధికారి పరిశీలించే అవకాశం ఉంటుందని తెలిపారు.సమాజంలో ప్రశాంత వాతావరణాన్ని కాపాడేందుకుప్రతి ఒక్కరూ చట్టాన్ని గౌరవించాలని,సత్ప్రవర్తనతో జీవించాలని అన్నారు.ఈ అవగాహన కార్యక్రమం ద్వారా రౌడీ షీటర్లలో చట్టంపై అవగాహన పెంపొందిం చడంతో పాటు, నేరాలకు దూరంగా ఉండి సమాజంలో బాధ్యతాయుతమైన పౌరులుగా జీవించేలా ప్రోత్సహించడం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ పి. నాగ దుర్గాప్రసాద్,వన్‌టౌన్,టూటౌన్ సి ఐ లు ఎం. నాగభూషణరావు, జె. సోమ నరసయ్య, ఎస్ ఐ లు లక్ష్మయ్య, శ్రీకాంత్ రెడ్డి, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



# నకిరేకల్ పోలీసుల చేతికి అంతర్రాష్ట్ర మొబైల్ దొంగల ముఠా

**-రూ.1.50 లక్షల విలువైన 21 మొబైల్ ఫోన్లు, నేరాలకు ఉపయోగించిన కారు స్వాధీనం**



**నకిరేకల్, ఆగస్టు 4 (ప్రజాజ్యోతి):** నకిరేకల్ పోలీసులు అంతర్రాష్ట్ర మొబైల్ ఫోన్ దొంగల ముఠాను అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి సుమారు రూ.1.50 లక్షల విలువైన 21 మొబైల్ ఫోన్లతో పాటు నేరాలకు ఉపయోగించిన మారుతిసుజుకిరిట్జ్‌కారును స్వాధీనం చేసుకున్నారు.శాలిగౌరారం మండలానికి చెందిన గడ్డి లక్ష్మయ్య ఫిర్యాదు మేరకు నకిరేకల్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 207/2026 కింద బీఎన్ఎస్ సెక్షన్లు 303(2), 318(4), ఐటీ యాక్ట్ సెక్షన్ 66(ఱ) ప్రకారం కేసు నమోదు చేశారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మొబైల్ ఫోన్ చోరీలపై ప్రత్యేక దృష్టి సారించిన పోలీసులు సాంకేతిక ఆధారాలు, సీసీటీవీ దృశ్యాలు, అనుమానితుల కదలికలను విశ్లేషిస్తూ దర్యాప్తు చేపట్టారు.ఈ క్రమంలో ఆగస్టు 4న నకిరేకల్ పట్టణంలోని ఇందిరాగాంధీ విగ్రహం సెంటర్ సమీపంలో ముగ్గురు వ్యక్తులు అనుమానాస్పదంగా సంచరిస్తూ బస్టాండ్, మార్కెట్లు, రద్దీ ప్రాంతాలను పరిశీలిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. వారిని అదుపులోకి తీసుకుని విచారించగా హైదరాబాద్ నుంచి మారుతి సుజుకి రిట్జ్ కారులో నకిరేకల్‌కు వచ్చి బస్టాండ్లు, మార్కెట్లు, ఇతర రద్దీ ప్రాంతాల్లో ప్రయాణికులను లక్ష్యంగా చేసుకుని మొబైల్ ఫోన్లను చోరీ చేస్తున్నట్లు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు.నిందితుల వద్ద నుంచి మొత్తం 21 మొబైల్ ఫోన్లు, నేరాలకు ఉపయోగించిన మారుతి సుజుకి రిట్జ్ కారు (ఏపీ 28 బి కే 4793)ను స్వాధీనం చేసుకున్న పోలీసులు నిందితులను రిమాండ్‌కు తరలించారు. కేసు దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు.



# స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేసేంతవరకు పోరాడుతాం

**- ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్**

**పట్టణం లో భారీ ర్యాలీ**




**మిర్యాలగూడ, ఆగస్టు 04,( ప్రజాజ్యోతి ):** విద్యార్థుల పెండింగ్ బకాయిలు విడుదల చేసేంతవరకు పోరాడుతూనే ఉంటామని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కంభంపాటి శంకర్ అన్నారు. మంగళవారం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పట్టణం లో రాఘవ టాకీస్ నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు సుమారు 1500మంది విద్యార్థులతో కలిసి భారీ ప్రదర్శన నిర్వహించడం జరిగింది. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకారపు నరేష్ ఖమ్మంపాటి శంకర్ లు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేద మధ్య తరగతి విద్యార్థుల స్కాలర్షిప్,ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందని అన్నారు. రాష్ట్రంలో 10,500 కోట్లు బకాయిలు ఉంటే గత ప్రభుత్వం పేరు చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం తప్పించుకునే ప్రయత్నం చేస్తుంది తప్ప బకాయిలో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయడంలో విద్యార్థుల పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని కోర్టు పదేపదే చెబుతున్న ప్రభుత్వం దున్నపోతు మీద వాన కురిసినట్టున్నది తప్ప ప్రభుత్వానికి చలనం లేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని విద్యార్థులు అందరితో కలిసి ఆగస్టు 6న, హైదరాబాద్లో జరిగే మహాధర్నా తో కాంగ్రెస్ ప్రభుత్వం దిగిరాకుంటే దేశంలో ధర్మేంద్ర ప్రధాన్ కు పట్టినగతి తెలంగాణ రాష్ట్రంలోముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పడుతుందని హెచ్చరించారు. విద్యార్థులతో పెట్టుకున్న ప్రభుత్వాలు బతికిబట్ట కట్టలేదన్న చరిత్రను కాంగ్రెస్ ప్రభుత్వం మర్చి పోవద్దని,అది కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం అవుతుందని అన్నారు. ఒక పక్క విద్యార్థులు ఉన్నత చదువులకు పోవాలంటే స్కాలర్షిప్ ఫీజ్ రియంబర్స్మెంట్ రాలేదు కాబట్టి సర్టిఫికెట్ లు ఇవ్వమని విద్యార్థులను ఇబ్బంది పెడుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం పైశాచిక ఆనందం పోదుతుంది అన్నారు.ఈకార్యక్రమంలో మాజీ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు మూడవత్ రవి నాయక్, మిర్యాలగూడ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు మూడవత్ జగన్ నాయక్, కుర్ర సైదా నాయక్ , దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న నాయక్,లోహి, ఝాన్సీ,బన్ని, హనుమంతు పవన్, బిస్మిల్లా,తరుణ్, సిపాయి,కల్పన, రాధిక, కళ్యాణి, స్పందన, శిరీష, కావ్య, అంజలి,మానసా, తదితరులు పాల్గొన్నారు.

# కనుల పండువగా శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి బోనాలు మరియు పుష్ప అలంకరణం



**నార్కట్ పల్లి, ఆగస్టు 4 ( ప్రజా జ్యోతి):** ఆషాడమాసం మంగళవారం సందర్భంగా స్ఫూర్తి కాలేజీ దగ్గర గురిజ అశోక్ స్వామి నిర్మాణం చేసిన శ్రీరేణుకఎల్లమ్మ కాళీ మాత దేవాలయంలో మంగళ వారం రోజున ఆలయ వ్యవస్థాపకులు గురిజ అశోక్ స్వామి ఆలయ ప్రధానఅర్చకులు బ్రహ్మశ్రీ ఉత్తర పల్లి నరసింహచార్యుల ఆధ్వర్యంలోప్రత్యేక పూజలు నిర్వహించారు ముందుగా గణపతి పూజ పుణ్యాహవాచనం అమ్మవారికి పంచామృత అభిషేకం శ్రీ ఆంజనేయస్వామికి సిందూర లేపనం అమ్మవారికి నూతన పట్టు వస్త్రాలు వివిద రకాల పూల మాలలతో దండలు వేసి లక్ష పుష్ప అర్చన బోనాలు సమర్పించి వేపమండలు గుగ్గిలం మైసాక్షి పోగలతో అమ్మవారి దర్శనం కనుల పండువగా జరిగింది భక్తులు పూనకాలతో వారి మొక్కులు చెప్పుకున్నారు తరువాత తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. సహాయ అర్చకులు ఉత్తర పల్లి మణికంఠ చార్యులు అమ్మవారిని పూలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు అర్చకులు అందోజు అమరేందర్ చార్యులుచోల్లేటి పవణ్ కుమార్ శర్మ మాసోజునవీన్ శర్మ కొత్తపేట నర్సింహ్మాచార్యులు మరియు ఉపేందర్ చారి (చార్మి),పరమేష్, గురిజ రామచంద్రుడు,గురుజ రామలు,గురిజ క్రాంతి,గణేష్,సతీష్,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బాలల హక్కులు, రక్షణ చట్టాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు




**రామన్నపేట, ఆగస్టు 4: (ప్రజా జ్యోతి):** రామన్నపేట మండలంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం (డీ సి పి యు) ఆధ్వర్యంలో మంగళవారం బాలల హక్కులు, బాలల రక్షణ మరియు బాలల సంక్షేమ చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా బాలల పరిరక్షణ విభాగం సోషల్ వర్కర్ ఎం. మత్స్యగిరి మాట్లాడుతూ ప్రతి చిన్నారికి సురక్షితమైన వాతావరణంలో జీవించే హక్కు ఉందన్నారు. విద్య, ఆరోగ్యం, పోషకాహారం, రక్షణతో పాటు సమగ్ర అభివృద్ధి ప్రతి చిన్నారి ప్రాథమిక హక్కులని పేర్కొన్నారు. పిల్లలపై ఎలాంటి హింస, వివక్ష లేదా నిర్లక్ష్యం జరగకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజం కలిసి బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. బాల్య వివాహాల నిషేధంపై అవగాహన కల్పిస్తూ, బాలికలకు 18 సంవత్సరాలు, బాలురకు 21 సంవత్సరాలు నిండకముందు వివాహం చేయడం చట్టవిరుద్ధమని తెలిపారు. ఇటువంటి వివాహాలను అరికట్టడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. బాల కార్మిక వ్యవస్థపై మాట్లాడిన ఆయన, 14 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టడం చట్టవిరుద్ధమని, బాల కార్మిక వ్యవస్థ వల్ల పిల్లల విద్య, ఆరోగ్యం, భవిష్యత్తుతీవ్రంగా దెబ్బతింటుందని వివరించారు. అనంతరం పోక్సో చట్టం, బాల కార్మిక వ్యవస్థ, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, గుడ్ టచ్ -- బ్యాడ్ టచ్ వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే చైల్డ్ హెల్ప్‌లైన్--1098 సేవల గురించి వివరిస్తూ, పిల్లలకు సంబంధించిన సమస్యలు లేదా అత్యవసర పరిస్థితుల్లో 1098కు సమాచారం అందించవచ్చని, ఫిర్యాదు చేసిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కె. భార్గవి, మహిళా సాధికారత కేంద్రం ప్రతినిధులు, స్కోప్ సంస్థ (ఎన్‌జీఓ) ప్రతినిధి బి. నరసింహరాజు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో రైతు మృతి



**మఠంపల్లి, ఆగస్టు 4 (ప్రజా జ్యోతి):** మఠంపల్లి మండలంలోని బక్కమంతులగూడెం గ్రామానికి చెందిన నిమ్మల నరేష్ మంగళవారం ఉదయం విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందిన ఘటన విషాదాన్ని నింపింది. పోలీసుల వివరాల ప్రకారం, గురువారం ఉదయం సుమారు 6:30 గంటలకు చౌటపల్లి గ్రామ శివారులో తనకు ఉన్న ఎకరం వ్యవసాయ పొలంలో మోటార్ స్టార్ట్ చేయడానికి నరేష్ వెళ్లాడు. ఈ క్రమంలో మోటార్‌కు ఉన్న స్టాటర్ నుంచి విద్యుత్ ప్రవాహం పొలంలోని ఫెన్సింగ్‌కు ఏర్పాటు చేసిన అల్యూమినియం తీగలకు ప్రమాదవశాత్తు చేరింది. విషయం తెలియని నరేష్ ఇనుప కంచెను పట్టుకోగా తీవ్ర విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి తండ్రి నిమ్మల బుచ్చయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు మఠంపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతుడు నిమ్మల నరేష్‌కు ఇద్దరు పిల్లలు ఉన్నట్లు ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు.

# రీజినల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆకస్మిక తనిఖీల్లో సంచలన అంశాలు

**-రూ.53.66 కోట్ల ప్రభుత్వ ధాన్యం గల్లంతు-మేళ్లచెరువు రైస్ మిల్లులో భారీ అవకతవకలు**

**-19,843 మెట్రిక్ టన్నుల ధాన్యం మాయం**





**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 04(ప్రజాజ్యోతి):** సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండలంలోని శ్రీ శ్రీనివాస సాయి శివాయ రైస్ ఇండస్ట్రీస్‌లో నిర్వహించిన ఆకస్మిక తనిఖీల్లో ప్రభుత్వ ధాన్యానికి సంబంధించిన భారీ అవకతవకలు వెలుగుచూశాయి. రీజినల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందం, నల్గొండ అధికారులు, జిల్లా పౌర సరఫరాల శాఖ సంయుక్తంగా నిర్వహించిన తనిఖీల్లో సుమారు రూ.53.66 కోట్ల మేర ప్రభుత్వానికినష్టంవాటిల్లినట్లుప్రాథమికంగాగుర్తించారు. అధికారులు రబీ 2022-23, రబీ 2023-24, ఖరీఫ్ 2024-25, రబీ 2024-25 సీజన్లకు సంబంధించిన ధాన్యం నిల్వలను పరిశీలించగా, ఆన్‌లైన్ రికార్డులు, స్టాక్ వివరాలు, మిల్లులో భౌతికంగా ఉన్న నిల్వల మధ్య భారీ వ్యత్యాసాలు ఉన్నట్లు తేలింది. ఆక్షన్ ధాన్యాన్ని మినహాయించి 19,843.429 మెట్రిక్ టన్నుల ప్రభుత్వ ధాన్యం అందుబాటులో లేకపోవడం అధికారులు గుర్తించారు. అంతేకాకుండా, రబీ 2022-23 సీజన్‌కు సంబంధించి ప్రభుత్వానికి చెల్లించాల్సిన రూ.5.66 కోట్ల బకాయిలు కూడా పెండింగ్‌లో ఉన్నట్లు తనిఖీల్లో వెల్లడైంది. మాయమైన ప్రభుత్వ ధాన్యం విలువను సుమారు రూ.48 కోట్లుగా ప్రాథమికంగా అంచనా వేశారు. ధాన్యం విలువతో పాటు బకాయిలను కలిపి ప్రభుత్వానికి రూ.53.66 కోట్ల నష్టం సంభవించినట్లు అధికారులు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. పూర్తిస్థాయి విచారణ అనంతరం తుది నివేదికను ప్రభుత్వానికి సమర్పించి, సంబంధిత చట్టాలు, ప్రభుత్వ ఉత్తర్వులు, నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. తనిఖీల్లో రీజినల్ విజిలెన్స్ అధికారి ప్రతాప్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గౌస్, జిల్లా పౌర సరఫరాల శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది, టెక్నికల్ అసిస్టెంట్లు తదితర అధికారులు పాల్గొన్నారు. జిల్లా పౌర సరఫరాల అధికారి మాట్లాడుతూ, ప్రభుత్వ ధాన్యాన్ని అక్రమంగా మాయం చేయడం, దుర్వినియోగం చేయడం లేదా ప్రభుత్వ ప్రయోజనాలకు విరుద్ధంగా వ్యవహరించడం వంటి చర్యలను ప్రభుత్వం ఏమాత్రం సహించబోదని స్పష్టం చేశారు. ఇటువంటి అక్రమాలకు పాల్పడిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## పని ప్రదేశంలో పాముకాటుతో మృతి చెందిన భవన నిర్మాణ కార్మికుని కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

**-భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గొరిగే సోములు**



**రామన్నపేట ఆగస్టు 4 ( ప్రజా జ్యోతి):** రామన్నపేట మండలం మునిపంపుల గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు ఉబ్రాతి వెంకన్న పని ప్రదేశంలో పాముకాటుకు గురై దురదృష్టవశాత్తు మృతి చెందడం అత్యంత బాధాకరమని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గొరిగే సోములు అన్నారు. మంగళవారం భవన నిర్మాణ కార్మిక సంఘం రామన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో మునిపంపుల గ్రామంలో వెంకన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా గొరిగే సోములు మాట్లాడుతూ, భవన నిర్మాణ రంగంలో పనిచేసే కార్మికులు ప్రతిరోజూ ప్రాణాలను పణంగా పెట్టి ఉపాధి పొందుతున్నారని, ఇటువంటి ప్రమాదాల్లో మరణించిన కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వం వెంటనే న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేబర్ శాఖ ద్వారా అందాల్సిన ప్రమాద బీమా, సంక్షేమ పథకాల ప్రయోజనాలు, ఎక్స్‌గ్రేషియా మరియు ఇతర అన్ని ఆర్థిక సహాయాలను ఆలస్యం లేకుండా మంజూరు చేసి, బాధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్మికుల భద్రత కోసం పని ప్రదేశాల్లో యజమానులు తగిన రక్షణ చర్యలు చేపట్టేలా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, ఇటువంటి విషాద ఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన భద్రతా ప్రమాణాలు అమలు చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు వంగాల మారయ్య, బుడ్డ ప్రసాద్, నాయకులు బూడిద ముత్యాలు, బూడిద నర్సింహ, గాదె గౌరీ శంకర్, జిట్ట వెంకన్న, బూడిద స్వామి, గట్టు మోహన్, మాస్కు వెంకన్న, గట్టు నగేష్ కార్మికులు, గ్రామ ప్రజలు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పెండింగ్ పనులు లేకుండ పూర్తి చేయాలి

**ఆర్డీఓ సూర్యనారాయణ**



**మోతె ఆగస్టు 4( ప్రజా జ్యోతి ):** మంగళవారం మండల పరిధిలోని నామవరం గ్రామంలో సర్ ఓటర్ నమోదు ప్రక్రియ ను పరిశీలించిన కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ బి యల్ ఓ ల తొ మాట్లాడుతూ..ఇప్పటి వరకు సర్ ఓటర్ నమోదు ప్రక్రియ లొ తప్పులు లేకుండా వేగంగా గ్రామంలో 970 ఓట్ల కు గాను వంద శాతం పూర్తి చేశారని సంతృప్తి వ్యక్తం చేశారు. ఇంకా ఏమైనా మిగిలి పోయిన పెండింగ్ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లొ తహసీల్దార్ యం వెంకన్న, ఆర్ఐ కర్నాకర్ రెడ్డి జిపి ఓ పల్లవి, బియల్ఓ లు రజిత కిషోర్ శాంత తదితరులు పాసల్గొన్నారు.

# న్యాయవాది మల్లయ్య హత్యకు నిరసనగా

## రామన్నపేట కోర్టు విధులు బహిష్కరించిన న్యాయవాదులు




**రామన్నపేట ఆగస్టు 4 (ప్రజా జ్యోతి):**
రామన్నపేటలో కోర్టులో విధుల బహిష్కరించిన న్యాయవాదులు నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ కోర్టు పరిధిలోని మల్లయ్య అనే న్యాయవాదిపై తీవ్రంగా దాడి చేసి హత్య చేసిన దానికి నిరసనగా రామన్నపేట కోర్టు పరిధిలో విధులు బహిష్కరించి నిరసన వ్యక్తం చేయడం జరిగింది అనంతరం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎండి మజీద్ మాట్లాడుతూ సభ్య సమాజంలో హత్యలతో సమస్యలు పరిష్కారం కావని న్యాయవాదిని హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఆయన కోరారు. ఐ లు రాష్ట్ర ఉపాధ్యక్షులు మామీడి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ న్యాయవాది మల్లయ్య ను హత్య అంటే న్యాయవ్యవస్థపై హత్య అని అన్నారు.దాడులు హత్యల సంస్కృతిని మానుకోవాలని హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఆయన కోరారు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు బాలరాజు, ప్రధాన కార్యదర్శి యాదాసు యాదయ్య, ఉయ్యాల హనుమంతు గౌడ్, బాతరాజు అశోక్ కుమార్, అమానుల్లా ఖాన్, నోముల స్వామి గడ్డం నరసింహ,సతీష్ రెడ్డి అజీజుద్దీన్,సురేష్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.ు

# తల్లిపాలు బిడ్డకు శ్రేష్టం, సంపూర్ణ ఆరోగ్యం

## - కౌన్సిలర్ షబానా అయూబ్



**మిర్యాలగూడ,ఆగష్టు 04,(ప్రజాజ్యోతి):** తల్లిపాలతోనే పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం అందుతుందని 43వ, వార్డు కౌన్సిలర్ షబానా అయూబ్ అన్నారు. మంగళవారం సీతారాంపురం సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ సెంటర్లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు తప్పనిసరిగా ముర్రుపాలు పట్టించాలని అందులో వ్యాధి నిరోధకశక్తిఅధికంగాఉంటుందన్నారు.ఆరునెలలపాటుతల్లిపాలుఅందించాలన్నారు తల్లిపాలలోని విటమిన్స్ అధికంగా ఉంటాయన్నారు. ఐసిడిఎస్ఆధ్వర్యంలోతల్లిపాలవారోత్సవాలునిర్వహించడంఅభినందనీయమన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలసహకారంతో నడిచే అంగన్వాడి కేంద్రాలలో పౌష్టికాహారం అందుతుందని లబ్ధిదారులు ప్రతి ఒక్కరు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. అంగన్వాడి అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు షాహిన్, మెరాజ్ సుల్తానా, ఆయాలు జగదీశ్వరీ, రాధభాయ్, సైదమ్మ, లబ్ధిదారులు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

# 'నషా ముక్త యువా' పోటీల్లో దేశముఖీ కళాశాల విద్యార్థినుల సత్తా

**భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 4 (ప్రజాజ్యోతి):.**
"నషా ముక్త యువా ఫర్ వికసిత్ భారత్" కార్యక్రమంలో భాగంగా ఎస్ఎల్ఎన్ఎస్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన వివిధ పోటీల్లో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఆర్మ్డ్ ఫోర్సెస్ ప్రిపరేటరీ డిగ్రీ కళాశాల ఫర్ ఉమెన్ (భోంగీర్) ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు విశేష ప్రతిభ కనబరిచారు. గ్రూప్ సింగింగ్‌లో ప్రథమ, నుక్కడ్ నాటకం, స్లోగన్ రైటింగ్, షార్ట్ ఫిల్మ్‌లలో ద్వితీయ, కవిత్వం, శాస్త్రీయ నృత్యంలో తృతీయ బహుమతులు సాధించారు. గ్రూప్ సింగింగ్‌లో విజేతలైన బృందం రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. కె. శ్రీలత, డైరెక్టర్ కల్నల్ రాజా దత్త, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు డా. ఎన్. పవని, డా. ఎన్. పద్మమ్మ తదితరులు విజేతలను అభినందించారు.



# అనియంత్రిత వేగానికి చెక్ పెట్టండి.. రక్షణ కవచంలా స్పీడ్ బ్రేకర్లు నిర్మించండి

## - రోడ్ సేఫ్టీ అధికారులకు కొత్తపల్లి ఉపసర్పంచ్ గార్లపాటి గోవర్ధన్ విజ్ఞప్తి



**హాలియా,ఆగస్టు4(ప్రజా జ్యోతి):**
అనుముల మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో మాచర్ల–నల్లగొండ (565) జాతీయ రహదారి ప్రాణసంకటంగా మారుతోంది. నిత్యం వందలాది వాహనాలు అపరిమిత వేగంతో ప్రయాణిస్తుండటంతో ఈ రహదారిపై నిత్యం ప్రమాద భయంతో స్థానికులు అల్లాడిపోతున్నారు.అదుపులేని వేగంతో దూసుకొచ్చే వాహనాలతో వరుస అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకుంటున్నాయని, ప్రజా రక్షణను దృష్టిలో ఉంచుకుని తక్షణమే సంబంధిత రోడ్ సేఫ్టీ అధికారులు సమగ్ర నివారణ చర్యలు చేపట్టాలని కొత్తపల్లి గ్రామ ఉపసర్పంచ్ గార్లపాటి గోవర్ధన్ డిమాండ్ చేశారు.ఈ ప్రధాన రహదారి గ్రామం గుండా వెళ్తుండటంతో నిత్యం పాఠశాలలకు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు,వృద్ధులు,ద్విచక్రవాహనదారులుతీవ్ర భయాందోళనల మధ్య రాకపోకలు సాగిస్తున్నారు.రోడ్డు దాటాలంటేనే ప్రతిక్షణం ప్రాణాలు అరచేతిలో పెట్టుకోవాల్సిన దుస్థితి నెలకొందని ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.వేగ నియంత్రణ చర్యలు లేకపోవడం వల్ల ప్రమాదాల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోందని ఆందోళన చెందారు.రోడ్డు ప్రమాదాల నివారణకు గాను గ్రామంలోని అత్యంత ప్రమాదకరమైన మూడు ముఖ్యమైన జంక్షన్లను, కూడళ్లను గుర్తించామని ఉపసర్పంచ్ తెలిపారు.ఆయా కీలక ప్రాంతాల్లో శాస్త్రీయ పద్ధతిలో స్పీడ్ బ్రేకర్లను నిర్మించడంతో పాటు,దూర ప్రాంతాల నుంచి వచ్చే వాహనదారులకు ముందస్తు సమాచారం అందించేలా నాణ్యమైన హెచ్చరిక సూచిక బోర్డులను రాత్రివేళల్లో స్పష్టంగా కనిపించే రేడియం రేఖలను ఏర్పాటు చేయాలని కోరారు. ఇకనైనా అధికారులు స్పందించి ముందస్తు జాగ్రత్తలు తీసుకోకపోతే అమాయకుల ప్రాణాలు గాలిలో కలసిపోయే ప్రమాదం ఉందని,తక్షణమే రవాణా,రోడ్ సేఫ్టీ అధికారులు స్థలాన్ని పరిశీలించి స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలే కవచం: డిఎస్పి

## -కొండమల్లేపల్లిలో వ్యాపారులు, వర్తక సంఘాలతో సమావేశం



**కొండమల్లేపల్లి, ఆగస్టు 4, (ప్రజాజ్యోతి):**
నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర అత్యంత కీలకమని పోలీసులు పేర్కొన్నారు. గౌరవ నల్గొండ జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ ఆదేశాల మేరకు, దేవరకొండ డీఎస్పీ ఆధ్వర్యంలో మల్లేపల్లి సీఐ, ఎస్ఐతో పాటు పోలీసు సిబ్బంది మంగళవారం సాయంత్రం కొండమల్లేపల్లి పట్టణంలోని వ్యాపారులు, వివిధ వర్తక సంఘాల ప్రతినిధులతో సీసీ కెమెరాల ఏర్పాటు పై అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. ప్రతి వ్యాపార సంస్థ, దుకాణం, వాణిజ్య సముదాయం, ప్రధాన కూడళ్లలో నాణ్యమైన సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల దొంగతనాలు, చోరీలు, ఇతర నేరాలను అరికట్టడంతో పాటు, నేరాల దర్యాప్తు వేగవంతమై నిందితులను త్వరగా గుర్తించే అవకాశం ఉంటుందని వివరించారు.వ్యాపారులు తమ దుకాణాల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి, వాటిని ఎల్లప్పుడూ పనిచేసే స్థితిలో ఉంచాలని, పోలీసు శాఖ చేపడుతున్న ఈ కార్యక్రమానికి పూర్తి సహకారం అందించాలని కోరారు.సమావేశంలో పాల్గొన్న వర్తక సంఘాల ప్రతినిధులు పోలీసు శాఖ చేపట్టిన ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, సీసీ కెమెరాల ఏర్పాటుకు తమ పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

# విద్యార్థులకు ఫీజు బకాయిల విడుదల చేయాలంటూ సి ఎం ఓ కు పోస్ట్ కార్డులు




**మిర్యాలగూడ, ఆగస్టు 04,( ప్రజాజ్యోతి ):**
తెలంగాణ రాష్ట్రంలో బీసీ విద్యార్థుల పెండింగ్ ఫీజు బకాయిలు 8 వేల కోట్ల రూపాయలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూమంగళవారం బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో మిర్యాలగూడ నుండి ముఖ్యమంత్రి కార్యాలయానికి ఉత్తరాల పోస్ట్ చేయడం జరిగింది ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు చదువు కోవాలంటే లక్షలు ఖర్చు చేసే పరిస్థితి ఏర్పడ్డది ప్రభుత్వం ప్రతి ఏటా ఇచ్చే ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు మూడు సంవత్సరాలుగా ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో విద్యార్థులను ఫీజులు కట్టాలి అని యాజమాన్యాలు వేధిస్తూ ఉంటే దిక్కుతోచని స్థితిలో విద్యార్థులు చదువులను మానిసే పరిస్థితి మన తెలంగాణలో ఏర్పడడం బాధాకరం అన్నారు. విద్యాశాఖ మంత్రిగా స్వయంగాముఖ్యమంత్రి వ్యవహరిస్తున్న ఇంత పెద్ద మొత్తంలో విద్యార్థులుఇబ్బందులకు గురవుతా ఉంటే కూడా ఎందుకు స్పందించడం లేదు అని ఆయన ప్రశ్నించారు. మరోపక్క కోర్సులు పూర్తి చేసుకున్న విద్యార్థులకు కళాశాల యాజమాన్యాలు సర్టిఫికెట్స్ ఇవ్వకపోవడంతో విద్యార్థులు ఉన్నత చదువులకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడ్డది కాబట్టి ప్రభుత్వం పేద విద్యార్థుల పక్షాన ఆలోచన చేసి పెండింగ్లో ఉన్నటువంటి ఫీజు రియంబర్స్మెంట్ నుపూర్తిస్థాయిలో విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరుతున్నాం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్క నాగేశ్వరరావు, బీసీ యువజన సంఘం జిల్లా కన్వీనర్ సిద్ధం రాజు, మునగాల శైలేందర్, బీసీ జేఏసీ పట్టణ నాయకులు దాసరాజు జయరాజ్, సైదా నాయక్, రవీందర్ నాయక్, రమేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల భక్తి కానుకలపై కన్నేసిన దుండగులు

**- హాలియా జడల రామలింగేశ్వర స్వామి ఆలయంలో హుండీ చోరీ**

**- రంగంలోకి క్లూస్ టీం -ప్రత్యేక పోలీసు బృందాలు - హాలియా సీఐ ఎస్. రాఘవరావు**

**హాలియా,ఆగస్టు4(ప్రజా జ్యోతి):** హాలియా పట్టణంలోని పురాతన,పార్వతి సమేత జడల రామలింగేశ్వర స్వామి ఆలయంలో సోమవారం రాత్రి ఆలయ పూజారి పూజా కార్యక్రమాలు ముగించుకొని ఆలయాన్ని మూసివేశారు.ఇదే రోజు రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ఆలయంలోకి చొరబడి హుండీని ఎత్తుకెళ్లినట్లు చైర్మన్ చేరుపల్లి ముత్యాలు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు పిర్యాదులో పేర్కొన్నారు.ఆలయ ప్రాంగణంలోకి అక్రమంగా చొరబడిన గుర్తుతెలియనిదుండగులు,భక్తులు భక్తిశ్రద్ధలతో సమర్పించుకున్న కానుకలతో నిండిన హుండీని అత్యంత చాకచక్యంగా అపహరించుకుపోయారు. అనంతరం ఆలయానికి సమీపంలో ఉన్న బ్రహ్మంగారి గుడి వెనుక వైపు నిర్జన ప్రాంతానికి హుండీని తరలించి, దానిని తీవ్రంగా పగులగొట్టి అందులోని నగదు మొత్తాన్ని దోచుకెళ్లారు.ఉదయాన్నే ఆలయానికి వచ్చిన అర్చకులు, భక్తులు హుండీ కనిపించకపోవడం,సమీపంలో పగిలిపోయి ఉండటాన్ని గమనించి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న తక్షణమే హాలియా సీఐ ఎస్. రాఘవరావు సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికిచేరుకుని పరిస్థితిని నిశితంగా పరిశీలించారు.అనంతరం క్లూస్ టీమ్ రప్పించి,హుండీ పరిసర ప్రాంతాలతో పాటు ఆలయ



ప్రాంగణంలో దుండగుల వేలిముద్రలు,ఇతర సాంకేతిక ఆధారాలను సేకరించారు. ఆధ్యాత్మిక శోభతో విలసిల్లే క్షేత్రంలో ఇటువంటి అపచారం జరగడంపై సీఐ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ,నిందితులను త్వరితగతిన పట్టుకునేందుకు ప్రత్యేక పోలీసు బృందాలను రంగంలోకి దించినట్లు వెల్లడించారు.పరిసర ప్రాంతాలలోని సీసీటీవీ కెమెరాల ఫుటేజీలను క్షుణ్ణంగా విశ్లేషిస్తున్నామని,ఈ ఆకృత్యానికి పాల్పడిన నిందితుల గుర్తించి త్వరలోనే తేల్చివారిని కఠినంగా శిక్షిస్తామని భక్తులకు భరోసా ఇచ్చారు.ఈ ఘటనపై ఆలయ చైర్మన్ చెరుపల్లి ముత్యాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తును వేగవంతం చేసినట్లు తెలిపారు.

# నిడమనూరు మండల ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక

**నిడమనూరు,ఆగస్టు 04(ప్రజాజ్యోతి):** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మత దురంహకారం కుల వివక్షత సాంఘిక అసమానతలు లేని సమ సమాజ నిర్మాణం కోసం జరిగే కర్తవ్య నిర్వహణకై జాతిని సమగ్ర అభివృద్ధి వైపు నడిపించే దిశగా క్షేత్రస్థాయిలో ఎమ్మార్పీఎస్ బలోపేతం చేయాలని ఎమ్మార్పీఎస్ నల్లగొండ జిల్లా సీనియర్ నాయకులు బొజ్జ చిన్న మాదిగ పిలుపునిచ్చారు.మంగళవారం నిడమనూరు మండలం కేంద్రంలో మండల ఇంచార్జీ సభాధ్యక్షుత వహించారు. ఏర్పుల వెంకటయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి, అనుబంధ సంఘాల సమావేశం ఏర్పాటు చేసుకున్నారు .ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నల్గొండ జిల్లా సీనియర్ నాయకులు మండల ఇన్చార్జి బొజ్జ చిన్న మాదిగ మాట్లాడుతూ షెడ్యూలు కులాల రిజర్వేషన్లు సాధించారు .జాతీయస్థాయిలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మాదిగల పేదరిక నిర్మూలన కోసం భవిష్యత్తు పోరాటం కొనసాగుతుందని తెలిపారు. సామాజిక ఆర్థిక రాజకీయ అసమానతలు లేని వ్యవస్థ కోసం జరిగే ఈ పోరాటానికి మాదిగలు మరింత శక్తివంతంగా సిద్ధం అవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం నిడమానురు మండల ఎంఆర్పిఎస్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ నిడమానురు మండల అధ్యక్షులుగాజిల్లా పెద్దులు ప్రధాన కార్యదర్శిగా:మాతంగి గోవిందు పోలే చిరంజీవి మాదిగ,ఉపాధ్యక్షులు - దోరేపల్లి సూర్య ప్రకాష్ ,బొజ్జ కృష్ణ మాదిగ,కార్యదర్శులు- చిత్రం శ్రీను ,చిత్రం మోహన్,సంయుక్త కార్యదర్శి -బొల్లంపల్లి రవి ,చిత్రం శంకరయ్య మాదిగ,ప్రచార కార్యదర్శి- బొజ్జ నాగయ్య లు ఎన్నికైనారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బొజ్జ పుల్లయ్య మాదిగ, పోలే రవి మాదిగ, కందుల వెంకటేశ్వర్లు ,దళిత క్రిస్టియన్ సంఘం జిల్లా అధ్యక్షుడు పెదవం రాజు, పెరుమాళ్ళ మట్టయ్య, ఇస్రం వెంకయ్య ,చిలుముల రవి, పెరుమల శీను, బొజ్జశేఖర్ ,బొజ్జ చిన్ని ,ముదిగుండ్ల గోపాల్, బొజ్జ ఉదయ్, కొండేటి వెంకటయ్య ,చిత్రం భిక్షం, భాష్పాక శ్రీను, బాష్పాక సైదులు, కొండేటి నాగయ్య, బొల్లంపల్లి నాగరాజు, మాతంగి రవి, నకరికంటే భాను ప్రకాష్ , శ్రీకాంత్ ,దిలీప్ ,శ్రీను, రవి, సత్యనారాయణ ,కోటేష్, వెంకటయ్య, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# పేట ప్రజలను అలరించనున్న జలకన్య ఎగ్జిబిషన్

**-జలకన్య ఎగ్జిబిషన్ ప్రారంభించిన ఏఐసిసి సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి**

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 04(ప్రజాజ్యోతి):** :సూర్యాపేట జిల్లా కేంద్రంలో మెట్రో ట్రేడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జలకన్య ఎగ్జిబిషన్ సూర్యాపేట జిల్లా ప్రజలను అలరించడం ఉందని ఏఐసిసి సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మాజీ టూరిజం చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 36వ వార్డు హౌసింగ్ బోర్డు కాలనీలో ఏర్పాటుచేసిన జలకన్య ఎగ్జిబిషన్ వారు ప్రారంభించి మాట్లాడారు. చిన్నలను పెద్దలను అలరించేలా జలకన్య షోతో పాటు ఆనందాన్ని పంచే జెయింట్ వీల్, బ్రేక్ డాన్స్, అందరికీ ఉపయోగపడే స్టాల్స్ తో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. పిల్లలు పాఠశాలలకు సెలవులు వచ్చినప్పుడు కొత్తగా ఏదైనా కోరుకుంటారని అలాంటి సమయంలో ఇలాంటి ఎగ్జిబిషన్లో ఎంతగానో ఉత్సాహాన్ని ఇస్తాయన్నారు. దూరప్రాంతాలకు వెళ్లే అవసరం లేకుండా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పెద్ద ఎత్తున ఎగ్జిబిషన్ ఏర్పాటుచేసిన నిర్వాహకులను అభినందించారు.



సామాన్యులకు అందుబాటు ధరల్లో ఎగ్జిబిషన్ ఐటమ్స్ ను ఉంచడంతో పాటు తగిన సౌకర్యాలు కల్పించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఇలాంటి ఎగ్జిబిషన్లో ఏర్పాటు చేసే వారికి తమ సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయన్నారు. సూర్యాపేట పట్టణ ప్రజలు జలకన్య ఎగ్జిబిషను సందర్శించి సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెలుగు వెంకన్న, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పాలగాని కృష్ణ, జ్యోతి కరుణాకర్, షేక్ ఫారుక్, నిర్వాహకులు అంకిత్, ఫిరోజ్, అలామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉండ్రాతి వెంకన్న మృతదేహానికి నివాళు లర్పించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**రామన్నపేట ఆగస్టు 4 (ప్రజా జ్యోతి ):** రామన్నపేట మండలం మునిపంపుల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు ఉండ్రాతి వెంకన్న మృతదేహానికి నివాళులర్పించి పూలమాలలు వేసిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అనంతరం కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, సర్పంచులు గర్దాస్ విక్రమ్, కోనూరు సాయికుమార్ ,మాజీ ఎంపీటీసీలు గాదె పారిజాత ,ఎండి ఆమీర్, మాజీ సర్పంచ్ డోగ్గిపర్తి జానకిరాములు, గ్రామ శాఖ అధ్యక్షుడు మామిళ్ళ అశోక్ ,ఉప సర్పంచ్ తాళ్ల క్రాంతి కుమార్, వార్డు మెంబర్లు మేకల రాములు ,కోనూరు లక్ష్మమ్మ, నాయకులు మామిడిపండు రెడ్డి, ఆవుల శ్రీధర్ ,తాళ్ల వెంకటేశం, ఎడవల్లి నరసింహ, కోనూరు మల్లేశం ,మేడి సిద్ధూ ,తదితరులు పాల్గొనడం జరిగింది.

## హైవేపై గుంతలను పూడ్చిన సూర్యాపేట ట్రాఫిక్ పోలీసులు

**-రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం**

**-వాహనదారుల భద్రతకు ప్రాధాన్యత**



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 04(ప్రజాజ్యోతి):** సూర్యాపేట జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పట్టణ ట్రాఫిక్ పోలీసులు సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చి జాతీయ రహదారి-65 (ఎన్‌హెచ్-65)పై వాహనదారులకు ప్రమాదకరంగా మారిన గుంతలను మంగళవారం తాత్కాలికంగా పూడ్చివేశారు.ఇటీవలకురిసినవర్షాలు,రహదారి విస్తరణ పనులు,అధిక వాహన రాకపోకల కారణంగా సూర్యాపేట పట్టణ పరిధిలోని జాతీయ రహదారిపై పలుచోట్ల పెద్ద గుంతలు ఏర్పడ్డాయి.దీంతో ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి నెలకొనడంతో పాటు ట్రాఫిక్ అంతరాయం కూడా ఏర్పడుతోంది.ఈ పరిస్థితిని గుర్తించిన ట్రాఫిక్ ఎస్ఐ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది స్వయంగా రంగంలోకి దిగి మట్టి,కంకరతో గుంతలను పూడ్చి రహదారిని వాహనాల రాకపోకలకు అనుకూలంగా తీర్చిదిద్దారు.గుంతల కారణంగా ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ మాట్లాడుతూ వాహనదారుల భద్రతే పోలీసు శాఖకు తొలి ప్రాధాన్యత.రహదారులపై ప్రయాణించే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలుపాటిస్తూ,పరిమితవేగంతోఅప్రమత్తంగాప్రయాణించాలి.శాశ్వత మరమ్మతులు జరిగే వరకు తాత్కాలికంగా గుంతలను పూడ్చి ప్రమాదాలనునివారించేందుకుచర్యలుతీసుకున్నాంఅనిపేర్కొన్నారు.ట్రాఫిక్‌పోలీసుల ఈ చర్యపై స్థానికులు,వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తూ వారి సేవలను అభినందించారు.

## గంజాయితో నలుగురు పట్టివేత ఒకరు పరారీ

**చింతలపాలెం, ఆగస్టు 4 (ప్రజా జ్యోతి):** చింతలపాలెం మండలం దొండపాడు గ్రామ శివారులోని శ్మశానవాటిక వద్ద గంజాయి కొనుగోలు చేసి వినియోగిస్తున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు మంగళవారం పోలీసులు దాడి నిర్వహించారు. తనిఖీల సందర్భంగా ఐదుగురు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించడంతో వారిని పట్టుకునేందుకు ప్రయత్నించగా ఒకరు పరారయ్యారు. మిగిలిన నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 50 గ్రాముల గంజాయి, ఒక సిగరెట్ పెట్టె, రెండు మొబైల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారిలో దొండపాడుకు చెందిన కేతవరపు సాయి వంశీ (23), సాకి వెంకటేశ్వర్లు (20), దేశాల నితీష్ (22), కోదాడ నయానగర్‌కు చెందిన చిన్నపంగు అభిలాష్ (25) ఉన్నారు. పరారైన వ్యక్తి దొండపాడుకు చెందిన తిరుమలగిరి శ్రీనివాస్‌గా పోలీసులు గుర్తించారు. అనంతరం నిందితుల సమక్షంలో పంచనామా నిర్వహించి వారిని గంజాయితో పాటు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఎస్సై పరమేష్ తెలిపారు.

## ఓటర్ల జాబితా రీ-వెరిఫికేషన్ వేగవంతం చేయాలి

# ఆగస్టు 10లోపు అర్హులైన ఓటర్ల వివరాలు నమోదు చేయాలి

-తహసీల్దార్ మంగ

**నడిగూడెం, ఆగస్టు4,ప్రజా జ్యోతి:** మండల పరిధిలోని 29 పోలింగ్ బూత్‌లలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం ఇప్పటికే 100 శాతం పూర్తయినప్పటికీ, మరింత ఖచ్చితత్వం కోసం మంగళవారం మరోసారి రీ-వెరిఫికేషన్ చేపట్టాలని తహసీల్దార్ మంగ బూత్ లెవెల్ ఆఫీసర్లకు (బీఎల్‌ఓలు) ఆదేశించారు.ఈ సందర్భంగా మండలంలోని కాగిత రామచంద్రపురం, బృందావపురం, వేణుగోపాలపురం గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి, బీఎల్‌ఓలకు పలు సూచనలు చేశారు. ఓటర్ల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించి, అర్హత ఉన్నప్పటికీ ఇప్పటివరకు పేరు నమోదు కాని వారిని గుర్తించి, వారి వివరాలను ఆగస్టు 10వ తేదీలోపు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు.ఓటర్ల జాబితాలో ఎలాంటి పొరపాట్లు లేకుండా పారదర్శకంగా,



నిబంధనల ప్రకారం సవరణ ప్రక్రియనుపూర్తి చేయాలని బీఎల్‌ఓలకు ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల బీఎల్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.


## గుడిపల్లి మండలంలోని గుడిపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ సభ్యులు భూతం బుచ్చయ్య మృతి పట్ల సర్పంచ్ కూన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి సంతాపం

**దేవరకొండ,గుడిపల్లి, ఆగస్టు 04,(ప్రజా జ్యోతి):** గుడిపల్లి మండలంలోని గుడిపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ సభ్యులు భూతం బుచ్చయ్య అకాల మరణం పట్ల గుడిపల్లి గ్రామ సర్పంచ్ కూన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని, సంతాపం వ్యక్తం చేశారు.బుచ్చయ్య అంతిమ యాత్రకు సంబంధించిన అన్ని రకాల ఏర్పాట్లను సర్పంచ్ కూన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి స్వయంగా దగ్గరుండి పర్యవేక్షించి, సజావుగా నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ కూన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. బుచ్చయ్య మృతి అత్యంత బాధాకరమని అన్నారు. మొదటి నుండి బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ఆయన చేసిన సేవలు ఎనలేనివని కొనియాడారు. పార్టీ కోసం ఆయన పడిన కష్టం, అందించిన సేవలను ఎన్నటికీ మర్చిపోలేమని పేర్కొంటూ, వారి



ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## నకిరేకల్ నియోజకవర్గానికి రూ.23 కోట్ల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ



**నకిరేకల్, ఆగస్టు 4 (ప్రజాజ్యోతి):** నకిరేకల్ నియోజకవర్గంలోని రామన్నపేట, చిట్యాల, నార్కట్‌పల్లి, కట్టంగూర్, నకిరేకల్ మండలాలకు చెందిన 256 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పన్నాలగూడెం క్యాంపు కార్యాలయంలో మంగళవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ఇప్పటి వరకు నకిరేకల్ నియోజకవర్గానికి సుమారు రూ.23 కోట్ల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేసినట్లు తెలిపారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. గత పదేళ్ల పాలనలో ప్రజలకు సబ్సిడీలు, సంక్షేమ పథకాల ప్రయోజనాలు సక్రమంగా అందలేదని విమర్శించారు.కడపర్తి సమీపంలో సుమారు రూ.200 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణాన్ని చేపడుతున్నామని, త్వరలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తామని ఎమ్మెల్యే వెల్లడించారు. నకిరేకల్ పట్టణంలో ఉద్దీపన ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు ఉచిత విద్య అందించే పాఠశాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.నకిరేకల్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేసిన ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకులు ప్రజా సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించేందుకు ముందుకు రావడం లేదని విమర్శించారు. మొదటి విడతలో నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లు కేటాయించామని, వాటి నిర్మాణాలు పూర్తవుతున్నాయని తెలిపారు. రెండో విడతలో మరో 2,000 ఇళ్లు మంజూరయ్యాయని, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా ఇళ్లను కేటాయిస్తామని పేర్కొన్నారు.



## ఉద్యోగం చేస్తూనే పీహెచ్‌డీ డాక్టరేట్ అందుకున్న పంచాయతీ కార్యదర్శి డాక్టర్ పూసపాటి నరేష్



**మిర్యాలగూడ, ఆగస్టు 04,( ప్రజాజ్యోతి ) :** కృషి, పట్టుదల ఉంటే లక్ష్యాలను సాధించడం సాధ్యమేనని మరోసారి నిరూపించారు మిర్యాలగూడ మండలం ఆలగడప గ్రామానికి చెందిన డాక్టర్ పూసపాటి నరేష్. గ్రామపంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తూనే ఉస్మానియాయూనివర్సిటీ నుంచి డాక్టరేట్ (పీహెచ్‌డీ) పట్టా అందుకుని గ్రామానికి, కుటుంబానికిగర్వకారణంగా నిలిచారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ, 2009 తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొంటూ అనేక కష్టాలను ఎదుర్కొన్నానన్నారు. అనంతరం 2018లో రాజనీతి శాస్త్రంలో పీహెచ్‌డీ ప్రవేశం పొంది, 2019లోగ్రామపంచాయతీ కార్యదర్శిగాప్రభుత్వ ఉద్యోగం సాధించినట్లు తెలిపారు. ఉద్యోగ బాధ్యతలనుసమర్థవంతంగా నిర్వర్తిస్తూనే, తన పరిశోధన పర్యవేక్షకులు చంద్రు మార్గదర్శకత్వంలో "దక్షిణ భారతదేశంలో ప్రాంతీయ పార్టీల ప్రభావం --తెలంగాణలో టీఆర్ఎస్ పాత్ర" అనే అంశంపై పరిశోధన పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ పరిశోధనకు గుర్తింపుగా ఉస్మానియాయూనివర్సిటీ డాక్టరేట్ పట్టా ప్రదానం చేయడం తనకు ఎంతో ఆనందంగాఉందన్నారు. తన తల్లిదండ్రుల కలను నెరవేర్చాలనే సంకల్పంతోనే ఈ పీహెచ్‌డీ పూర్తి చేశానని పేర్కొన్నారు.ఈ విజయాన్ని తన తల్లిదండ్రులు పూసపాటి నాగయ్య, నాగమణి, తన సతీమణి సాయి శిరీష, తనను ప్రోత్సహించిన కుటుంబ సభ్యులు, అలాగే తన అన్న దివంగత పూసపాటి రవీందర్ స్మృతికి అంకితం చేస్తున్నట్లు తెలిపారు.నరేష్ సాధించిన ఈ ఘనత పట్ల గ్రామస్తులు, మిత్రులు,ప్రజాప్రతినిధులు, సహోద్యోగులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకుఅభినందనలు తెలియజేశారు. ముందు ముందు మరిన్ని విజయాలు సాధించాలన్నారు.

## భూముల రీ సర్వే తో భూ సమస్యలు పరిష్కారం

-ఆర్డీఓ రమణారెడ్డి – క్షేత్రస్థాయి పరిశీలన



**మిర్యాలగూడ,ఆగస్టు 04,( ప్రజాజ్యోతి ):** భూముల రీ సర్వే తో ఏళ్ల తరబడి పేరుకుపోయిన భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని మిర్యాలగూడ ఆర్డీవో ఎస్ రమణారెడ్డి అన్నారు. మంగళవారం మిర్యాలగూడ రెవెన్యూ డివిజన్ పరిధిలోని వేములపల్లి మండలం తిమ్మారెడ్డిగూడెం గ్రామపంచాయతి శివారులో పట్టా భూముల రీ సర్వే, డి మార్కింగ్ తీరును పరిశీలించారు.భూములను సర్వే చేసే రైతుల ను సిబ్బంది సంప్రదించాలని ఆయన సూచించారు. భూముల రీ సర్వేతో భూ సమస్యలు సమసి పోవాలన్నారు. నిష్పక్షపాతంగా, పారదర్శకంగా రీ సర్వే నిర్వహించాలని ఆయన కోరారు. ఆయన వెంట వేములపల్లి తహసీల్దార్ హేమలత, సర్వేయర్, గ్రామ పాలన అధికారి పాల్గొన్నారు.

## ఎరువుల డీలర్ షాపులను ఆకస్మిక తనిఖీ

### - వ్యవసాయ అధికారి ఎస్ పద్మజ



**మునుగోడు, జూలై, 04, (ప్రజా జ్యోతి)** మునుగోడు మండల కేంద్రంలోని డీలర్ ఎరువు షాపులను తనిఖీ నిర్వహించడం జరిగింది అలాగే కొంపల్లి గ్రామం లోని అశోక్ మరియు వీరమల్ల భాస్కర్ రైతు పొలాన్ని సందర్శించడం తోఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులుఅధిక మొత్తంలో యూరియా తీసుకుని నిలువ చేసుకోవడం ఇలాంటివి చేయకూడదని, దానివల్ల నిజంగా అవసరం ఉన్న రైతులకి అందుబాటులోకి రాకుండా పోతుందని తెలియజేశారు. ఎరువులు, పురుగు మందులను అధిక మోతాదులో వాడకుండా అవసరం ఉన్నంత మేరనే వాడుకోవాలని తెలియజేశారు. అలాగే నీటి వసతి ఉన్నంతవరకే పంటలను వేసుకోవాలని తెలియజేశారు. నీటి వసతి లేనిచోట ఆరుతడి పంటలైన కందులు, పెసర్లు, మినుములు, నువ్వులు, కుసుమలు, ఆముదం, చిరుధాన్యాలు ఇలాంటి పంటలను వేసుకోవాలని తెలియజేశారు. ఇప్పుడు బోర్లు పోస్తున్నాయి కదా అని చెప్పి అధిక ఎకరాలలో వరి పంట వేసి ఆ తర్వాత ఎల్నినో ప్రభావం వలన వర్షాలు పడకపోతే రైతులు ఇబ్బంది పడాల్సి వస్తుందని తెలియజేశారు. అందుకే పంట మార్పిడి చేసుకొని వరి పొలాలలో ఇతర పంటలను వేసుకోవాలని తెలియజేశారు. వరిలో నాట్లు వేసుకునే ముందు నారు కొనులు తుంచి నాటుకోవడం వలన కాండం తొలిచేపురుగు ఒక ఉధృతిని తగ్గించుకోవచ్చు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ లు అభిలాష్, వహీద్ మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## యువత,మహిళల వినూత్న ఆలోచనలకు వీ హబ్ వేదిక

### గ్రామీణ విద్యార్థులు,మహిళా పారిశ్రామికవేత్తల కోసం కొత్త జాతీయ స్థాయి కార్యక్రమాలు

### సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్




**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 04(ప్రజాజ్యోతి):** నూర్యాపేట జిల్లాలోని యువత,మహిళల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసి,వారి వినూత్న ఆలోచనలకు గ్లోబల్ వేదిక కల్పించేందుకు వీ హబ్ (వి హబ్) ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టిందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ, సెమీ అర్బన్ ప్రాంతాల విద్యార్థులు, టైర్-2, టైర్-3 నగరాల్లోని మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా జాతీయ స్థాయి శిక్షణ కార్యక్రమాలను ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు.మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, 'గ్రాస్‌రూట్స్ యూత్ ఇన్నోవేషన్ ప్రోగ్రామ్', 'సోషల్ ఇంపాక్ట్ అండ్ ఆంత్రప్రెన్యూర్షిప్' పేరిట రెండు ప్రత్యేక కార్యక్రమాలను అమలు చేయనున్నట్లు తెలిపారు.యువతను ఉద్యోగాల కోసం ఎదురుచూసే వారిగా కాకుండా,ఉద్యోగాలను సృష్టించే పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.17 నుంచి 23 సంవత్సరాల మధ్య వయస్సు గల అండర్ గ్రాడ్యుయేట్,పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు ఈ కార్యక్రమాలకు దరఖాస్తుచేసుకోవచ్చునితెలిపారు.జిల్లా స్థాయిలో హ్యాకథాన్లు,ఐడియేషన్ సెషన్లునిర్వహించి,ఎంపికైనవారికి12వారాలపాటుఇంటర్న్‌షిప్,పేటెంటింగ్ సహాయం,సాఫ్ట్ స్కిల్స్ శిక్షణ అందించనున్నట్లు చెప్పారు.ఆలోచన దశ నుంచి ప్రొటోటైప్ తయారీ వరకు పూర్తి మార్గదర్శకత్వం కల్పిస్తామని వివరించారు.మహిళల ఆర్థిక సాధికారతకు ప్రాధాన్యం ఇస్తూ,టైర్-2,టైర్-3 ప్రాంతాల్లోని మహిళలు,వెనుకబడిన వర్గాలు,దివ్యాంగులు,ట్రాన్స్‌జెండర్ల కోసం సోషల్ ఇంపాక్ట్ అండ్ ఆంత్రప్రెన్యూర్షిప్ కార్యక్రమాన్ని రూపొందించినట్లు కలెక్టర్ తెలిపారు. ఎఫ్‌ఎంసీజీ, ఫుడ్ ప్రాసెసింగ్, చేనేత తదితర రంగాల్లో వ్యాపారాలు నిర్వహిస్తున్న వారికి ఈ కార్యక్రమంలో ప్రాధాన్యత కల్పించనున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో భాగంగా మూడు నెలలపాటు డిజిటల్ నెట్‌వర్కింగ్, బిజినెస్ బేసిక్స్‌పై శిక్షణతో పాటు, ఆరు నెలలపాటు ఫండింగ్, లీగల్ సపోర్ట్, డిజిటల్ మార్కెటింగ్ అంశాల్లో సహాయం అందించనున్నట్లు వివరించారు. జిల్లాలో మహిళా ప్రామాణికతా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, స్థానిక మహిళా వ్యాపారులు వాటి ద్వారా సేవలు పొందవచ్చని తెలిపారు.ఆసక్తి గల అభ్యర్థులు వీ హబ్ వెబ్‌సైట్‌లో పూర్తి వివరాలు తెలుసుకుని దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అనంతరం వీ హబ్ కార్యక్రమాల పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సమావేశంలో డీఆర్‌డీఓ ప్రాజెక్టు డైరెక్టర్ సన్యాసయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, మెప్మా పీడీ శ్రీనివాస్, జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు, వీ హబ్ సీఈఓ సీతా పల్లచుని, అసోసియేట్ డైరెక్టర్ జహీర్ అక్తర్ షేక్, ఊహ సజ్జతో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## 6 కిలోల గంజాయి, 38 కోడైన్ టోసెక్స్ సిరప్ బాటిళ్లు స్వాధీనం

### -మాదకద్రవ్యాల అక్రమ రవాణా, -ఏడుగురు నిందితులు, ముగ్గురు బాల నేరస్తులు అదుపులో

### - ఒడిశా నుంచి గంజాయి సరఫరా, ప్రిస్క్రిప్షన్ లేకుండా మత్తు సిరప్ విక్రయం బట్టబయలు




**కోదాడ టౌన్, ఆగస్టు 4 ప్రజా జ్యోతి:** విక్రయాలపై కోదాడ టౌన్ పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. ఒడిశా నుంచి అక్రమంగా గంజాయిని తరలిస్తూ, వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండానే కోడైన్ కలిగిన టోసెక్స్ దగ్గు సిరప్‌ను మత్తు పదార్థంగా విక్రయిస్తున్న ముఠాను పోలీసులు పట్టుకుని భారీగా గంజాయి, మత్తు సిరప్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు.సోమవారం కోదాడ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి కేసు వివరాలను వెల్లడించారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఆగస్టు 2న శ్రీరంగాపురంలోని దేగబాబు ఫంక్షన్ హాల్ సమీపంలో ప్రత్యేక నిఘా పెట్టిన పోలీసులు దాడులు నిర్వహించగా, 6 కిలోల గంజాయితో పాటు కోడైన్ కలిగిన 38 టోసెక్స్ దగ్గు సిరప్ బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు.ఈ కేసులో ఏడుగురు ప్రధాన నిందితులు, ముగ్గురు బాల నేరస్తులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. మరో నిందితుడు పరారీలో ఉండగా, అతని కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు కొనసాగుతోందన్నారు.విచారణలో నిందితులు ఒడిశా నుంచి గంజాయిని తెచ్చి కోదాడ పరిసర ప్రాంతాల్లో విక్రయిస్తున్నట్లు, అలాగే కోడైన్ కలిగిన టోసెక్స్ దగ్గు సిరప్‌ను వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండానే యువతకు విక్రయిస్తూ మత్తుకు బానిసలుగా మారుస్తున్నట్లు తేలిందని డీఎస్పీ పేర్కొన్నారు.మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలపై ఎలాంటి రాజీ ఉండదని, యువత భవిష్యత్తును నాశనం చేసే ముఠాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు. ప్రజలు తమ పరిసరాల్లో మాదకద్రవ్యాల విక్రయం, అనుమానాస్పద వ్యక్తుల సంచారం గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, సమాజంలో మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రజల సహకారం ఎంతో అవసరమని, సమాచారమిచ్చే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. పోలీసులు నిరంతరం ప్రత్యేక నిఘా కొనసాగిస్తూ ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతారని హెచ్చరించారు.

## క్రమశిక్షణతోనే విజయానికి బాట మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి

### -సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నరసింహ




**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 04(ప్రజాజ్యోతి):** క్రమశిక్షణతో కూడిన అలవాట్లు మంచి భవిష్యత్తుకు,విజయానికి పునాది వేస్తాయని జిల్లా ఎస్పీ కె.నరసింహ విద్యార్థులకు సూచించారు.తప్పులు చేసిన వారిని సంస్కరించడానికే చట్టాలు ఉన్నాయని,మాదకద్రవ్యాల మత్తు యువత జీవితాలను నాశనం చేస్తుందని హెచ్చరించారు.నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సూర్యాపేట జిల్లా పోలీసు శాఖ,బ్రహ్మకుమారీస్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో పట్టణంలోని 60 ఫీట్ల రోడ్డులో ఉన్న జయ పాఠశాలలో మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం,విద్యార్థులతో ప్రతిజ్ఞ నిర్వహించారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్పీ కె నరసింహ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మాదకద్రవ్యాల నిర్మూలనకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నాయని,"నషా ముక్త్ భారత్ అభియాన్" ద్వారా సమాజం నుంచి డ్రగ్స్, గంజాయిని పూర్తిగా నిర్మూలించేందుకు కృషి చేస్తున్నాయని తెలిపారు.విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని నిరంతర సాధనతో ముందుకు సాగాలని సూచించారు.మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని,పేదరికాన్ని జయించి కష్టపడి చదివి దేశ అత్యున్నత పదవిని అధిరోహించిన ఆయన జీవితం ప్రతి విద్యార్థికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.నేటి యువతకు సాంకేతికత,ఉన్నత విద్య, రవాణా వంటి అనేక అవకాశాలు అందుబాటులో ఉన్నందున వాటిని సద్వినియోగం చేసుకుని విజయపథంలో నడవాలని సూచించారు.సోషల్ మీడియాకు బానిసలు కాకుండా,సాంకేతికతను విద్యాభివృద్ధికి వినియోగించుకోవాలని, మంచి-చెడులను గుర్తించి చెడు అలవాట్లకుదూరంగా ఉండాలని పిలుపునిచ్చారు.డ్రగ్స్,గంజాయి వంటి మాదకద్రవ్యాలు యువతను నిర్వీర్యం చేసి నేరాల వైపు నెడుతున్నాయని, వాటి కారణంగా విలువైన భవిష్యత్తును కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.మహిళలు,బాలికల భద్రతకు జిల్లా పోలీసు శాఖ అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, బాధితులకు అండగా నిలిచేందుకు "పోలీస్ అక్క" కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు.ఎవరైనా వేధింపులకు గురిచేస్తే వెంటనే డయల్-100కు సమాచారం ఇవ్వాలని సూచించారు.సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో అపరిచితుల మాటలను నమ్మి మోసపోవద్దని,ఆర్థిక లావాదేవీల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే మైనర్లు వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు చోటుచేసుకుంటు న్నాయని,విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా ప్రయాణించాలని కోరారు.అనంతరం విద్యార్థులతో మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రతిజ్ఞ చేయించగా, జిల్లా పోలీసు కళాబృందం పాటలు, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా డ్రగ్స్ నిర్మూలన, క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసంపై అవగాహన కల్పించింది.ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారీస్ సంస్థ ప్రతినిధి హిమబిందు,జయ పాఠశాల ప్రిన్సిపాల్ ఉపేందర్,పట్టణ ఇన్‌స్పెక్టర్ వెంకటయ్య,ఎస్ఐలు యాదవేందర్,కనకరత్నం,షీ టీం ఎస్ఐ నీలిమ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, బ్రహ్మకుమారీస్ సంస్థ సభ్యులు పాల్గొన్నారు.